క్లుప్తంగా

దర్గాకు పోటెత్తిన భక్తులు



ఫాతెహాలు చేస్తున్న ధర్మకర్త

కౌతాళం: మండల కేంద్రంలో మత సామర స్యానికి ప్రతీకగా వెలుగొందుతున్న జగద్గురు ఖాదర్‌లింగ స్వామి దర్గాకు గురువారం భక్తులు తరలివచ్చి స్వామి సన్నిధిలో భక్తిశ్ర ద్ధలతో ఫాతెహాలు, ప్రార్థనలు చేశారు. దీంతో దర్గా పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో సంద డిగా మారాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పిండి వంటలు వండి స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజామున ఐదు గంట లకు దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా చిష్తీ, పీఠాధిపతి ఖాదర్‌బాషా చిష్తీలు స్వామి సమా ధికి గంధం పూసి ప్రత్యేక ఫాతేహాలను చేప ట్టారు. భక్తులకు అన్నదానం చేశారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం



మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు

ఆదోని సెంట్రల్: మొక్కలు నాటి పర్యావర ణాన్ని కాపాడుకుందామని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్ పిలుపునిచ్చారు. ఎన్‌సీసీ దినోత్సవం పురస్క రించుకొని కళాశాలలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడు తూ.. ప్రస్తుతం అడవులు అంతరించిపోవడం ద్వారా కాలుష్యం పెరిగిపోతుందన్నారు. దీం తో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు నాటి పరిరక్షించాలని పిలుపుని చ్చారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపాల్ బాల స్వామి, ఎన్‌సీసీ అధికారి గోవిందు, ఎన్‌సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణామృత ప్రాసనం పంపిణీ



చిన్నారులకు మందు వేస్తున్న అవోపా అధ్యక్ష కార్యదర్శులు

ఆదోని అర్బన్: ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషన్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో చేపట్టిన స్వర్ణామృత మందు పంపిణీ కార్యక్ర మానికి విశేష స్పందన లభించింది. వికాస తరం గిని వారి సహకారంతో కాకుబాళ్ నగేష్, శ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి ఆశీస్సులతో స్వర్ణా మృత ప్రాసనం మందును 219 మంది పిల్లలకు ఉచితంగా అందజేసినట్లు పట్టణ అవోపా అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, రఘు తెలిపారు. స్థానిక అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో గురువారం పిల్లలకు ఈ మం దును పంపిణీ చేశారు. దాత కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ.. ఈ మందు ద్వారా రోగనిరోధక శక్తి, మేధాశక్తి, ఆయుష్షు, చర్మ సౌందర్యం పెరు గుతుందన్నారు. అవోపా సభ్యులు రాజేష్, వెంక టేష్‌బాబు, రవి, రత్నయ్య, మమతాశ్రీ, శ్రీదేవి, తులసి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ చేయాలి



ఆర్‌యూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: బీఈడీ, డిగ్రీ కళాశాలల్లో జరిగే అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి సం ఘాల నాయకులు కృష్ణ, అఫ్రిది, వెంకటేష్, నాగరాజు, రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాయలసీమ యూనివర్సిటీలో రిజి స్ట్రార్ విజయ్‌కుమార్‌నాయుడును కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయా కళాశాలల్లో తర గతులు నిర్వహించకుండానే విద్యార్థుల నుండి వేలకు వేలు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని నాయకులు వీసీ దృష్టికి తీసుకెళ్లారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించండి



డీఈకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రి సిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమేష్‌చౌద రి, నాయకులు జావిద్, నాగన్న కోరారు. ఈమే రకు డీఈ విజయరాజుకు గురువారం వారు విన తిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడు తూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. విధినిర్వహణలో చనిపోతే కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. 2022 పీఆర్సీ ప్రకారం బేసిక్ వేతనం, ఎరియర్స్ చెల్లించాలన్నారు.

విద్యార్థులకు 'అపార్' కష్టాలు

- వివరాల నమోదులో ఇబ్బందులు
- సరిచేయించుకుని రావాలని పంపుతున్న ఉపాధ్యాయులు
- ఆధార్ కేంద్రాల వద్ద పడిగాపులు



ఆధార్ కేంద్రంలో గుమికూడిన ప్రజలు

ఆదోని సెంట్రల్: విద్యార్థులకు ఆధార్ తరహాలో శాశ్వత గుర్తింపు సంఖ్యతో కూడిన అపార్ ఐడీ కేటా యించాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఆటోమేటిక్ పర్మి నెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) పేరుతో ప్రత్యేక నంబర్ కోసం విద్యార్థుల వివరాలను నమోదు చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు కష్టాలు మొదలయ్యాయి. ఆధార్‌లోని తప్పుల తడకలను సరిదిద్దుకునేందుకు గురువారం నేషనల్ బ్యాం కులో ఉన్న ఆధార్ కేంద్రానికి విద్యార్థులు, తల్లిదం డ్రులు పోటెత్తారు.

తప్పులను సరిదిద్దుకోవడానికి అవస్థలు

పాఠశాల రికార్డుల్లో, ఆధార్ కార్డులో, జనన ధ్రువీక రణ పత్రంలోనూ వివరాలు ఒకేలా ఉంటేనే అపార్ ఐడీ కేటాయించడం సాధ్యమవుతుంది. విద్యార్థులు చదువుతున్న పాఠశాల, కళాశాలల్లో కొంతమంది వివరాలు తప్పుల తడకగా ఉన్నాయి. దీంతో అపార్ ఐడీ నంబర్ క్రియేట్ కావడానికి ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. ఆధార్‌లో ఒక డేటా ఆఫ్ బర్త్ ఉంటే టీసీలో మరో తేదీ నమోదై ఉంటుంది. ఆధార్‌లో సర్ నేమ్ ఒకటి ఉంటుంది. టీసీలో మరొకటి ఉంటుంది. వివరాల్లో ఒక్క అక్షరం మారినా ఇబ్బందులు తప్పవు. వీటిని సరిచేసుకుని రమ్మని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను పంపుతున్నారు. దీంతో ఈ వివరా లను సరిచేసుకోవడానికి ఆధార్ కేంద్రానికి వెళితే బర్త్ సర్టిఫికెట్ తీసుకొని రమ్మని చెపుతున్నారు. దీం తో విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ కార్యాల యాలు, ఆధార్ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతు న్నారు. ఆధార్‌లోని తప్పులను సరిచేయడానికి పట్ట ణంలో రెండు కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయి. దీంతో కష్టాలు తప్పడం లేదు. ఆధార్‌లోని తప్పులను సరిచేసుకోవడానికి అధికారులు అదనం గా కేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలు వురు కోరుతున్నారు.

- ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు 274 ఉన్నాయి. ఆయా పాఠశాలలు, కళాశాలల్లో 70,582 మం ది విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థుల ప్రవే శాలకు సంబంధించి ప్రస్తుత పాఠశాల, కళా శాలల్లో ఆధార్ కార్డులోని వివరాలను నమోదు చేస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహిస్తున్న యుడైజ్ ప్లస్ వెబ్‌సైట్‌లో ఇప్పటివరకు 43,582 మంది విద్యార్థుల వివరాలను నమోదు చేసి ప్రత్యేక అపార్ నంబర్ కేటాయింపు చేయడం జరిగిం ది. దీని ద్వారా విద్యార్థి ఇంటర్ పూర్తికాగానే డిగ్రీ విద్యకు వెళ్లేందుకు గతంలో చదివిన కోర్సుల వివరాలు నమోదు చేసే వ్యవస్థ లేకుండా పోతుంది. కేంద్రం అమలులోకి తెచ్చిన అపార్ ఐడీ నంబర్‌తో విద్యార్థికి సం బంధించిన అకడమిక్ ప్రగతి, చదివిన కోర్సుల వివరాలు అందుబాటులో ఉం టాయని అధికారులు చెబుతున్నారు.

63 శాతం నమోదు పూర్తి



అపార్ ఐడీలో 63 శాతం మంది విద్యార్థుల వివరాలను నమోదు చేశాం. కొంత మంది విద్యార్థుల వివరాలు ఆధార్, టీసీలో తేడాలు ఉన్నాయి. దీంతో నమోదు చేయడానికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ఆధార్‌లోని తప్పులను సరిచేసుకొని రావాలని విద్యార్థులకు సూచించాం. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తప్పులను సరి చేసేందుకు మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధికారులకు వివరించాం.

– శ్రీనివాసులు, ఎంఈఓ–2

పుట్టిన తేదీ తప్పుగా నమోదైంది



నాకు ఆధార్‌లో, టీసీలో పుట్టిన తేదీ వేర్వేరుగా నమోదై ఉంది. దీంతో ఆధార్‌లోని పుట్టిన తేదీని మార్చుకొని రావాలని ఉపాధ్యా యులు చెప్పారు. ఇందుకోసం ఆధార్ కేంద్రానికి వెళితే తహసీల్దార్ కార్యాల యానికి వెళ్లి బర్త్ సర్టిఫికెట్ తీసుకొని రావాలని చెబుతున్నారు. బర్త్ సర్టిఫికెట్ కోసం అవస్థలు పడు తున్నాం. బర్త్ సర్టిఫికెట్ వస్తే గాని ఆధార్‌లోని పుట్టిన తేదీ మార్పు చేయడం కుదరదు అం టున్నారు.

– వినయ్ తేజ, విద్యార్థి

మూడు రోజులుగా తిరుగుతున్నాం



ఆధార్‌లో పుట్టిన తేదీ మార్చు కునేందుకు మూడు రోజుల నుంచి తిరుగుతున్నాం. అయినా పని కాలేదు. ఆధార్ కేంద్రం వాళ్లు అడిగినట్లు సచి వాలయం నుంచి బర్త్ సర్టిఫికెట్ తీసుకొని వచ్చినా మార్పులు, చేర్పులు చేసుకునే వాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు చర్యలు చేపట్టి అదనంగా ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేయాలి.

– రామాంజిని, విద్యార్థి తండ్రి

పోలింగ్ సరళిపై అవగాహన ఉండాలి

నందవరం : పోలింగ్ సరళిపై విద్యార్థులు అవగా హన పెంచుకోవాలని హెచ్‌ఎం శేఖరప్ప అన్నారు. గురువారం మండల కేంద్రం నందవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు విద్యార్థులకు పోలింగ్ సరళిపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఉమాదే వి, పార్వతి దేవి, మద్దయ్య, పరమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాలలో ప్రజలకు ఓటు హక్కు వజ్రాయుధమని పేర్కొన్నారు. ఐదేళ్ల కోసారి ఎన్నికల సరళిపై మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, ప్రసాద్, బసవరాజు, విజయలక్ష్మీ, ఎల్లప్ప, సుర్యనారాయణ, లక్ష్మీకళ, ప్రమీలమ్మ, వాణీ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



డ్రైవింగ్ లైసెన్స్‌ను పరిశీలిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాసులు

నందవరం : మండల పరిధిలోని ముగతి గ్రామం లోని 167వ జాతీయ రహదారి సర్కిల్ ఎస్‌ఐ ఆధ్వ ర్యంలో గురువారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పని సరి హెల్మెంట్ ధరించాలని సూచించారు. వాహనచో దకులు రోడ్డు నిబంధనలు పాటించాలని, అతిక్ర మిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసులు రాముడు, నాగరాజు పాల్గొన్నారు.

రీసర్వే పకడ్బందీగా చేపట్టాలి



భూముల సర్వే వివరాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్

ఎమ్మిగనూరురూరల్: భూముల రీ సర్వేను తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. గురువారం మండల పరిధిలోని ఏనుగుబాల గ్రామంలో జరిగే రీ సర్వేను ఆయన పరిశీలించారు. అలాగే గ్రామంలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లిని క్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు లేకుండా రీ సర్వే చేయించి సరిహద్దులు ఏర్పాటు చేయించాల న్నారు. సర్వేలో ఏమైన సమస్యలుంటే వాటికి వెం టనే పరిష్కారం చూపించాలని తెలిపారు. సర్వే యర్లు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, రైతు లకు న్యాయం చేయాలన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌లలో సందర్శించి రికా ర్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీజన్ వ్యాధులు సోకకుండా చూడాలని, అవసర మైతే హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సూచిం చారు. పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆర్‌బీకె రైతులకు ఉపయో గకరంగా ఉండాలని, అధికారులు రైతులకు అందు బాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ జోతిర్మయి, డిప్యూటీ సర్వేయర్ శ్రీని వాసరాజు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను పరిశీలించిన సబ్‌కలెక్టర్

ఎమ్మిగనూరుటౌన్: గత వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో శివన్న నగర్ వద్ద జగనన్న కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణాలను గురువారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డితో కలిసి ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. ఎన్ని గృహాలు పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని కావాల్సి ఉందని హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన గృహాలను పూర్తిచేసేం దుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

24న బ్రాహ్మణ కార్తీక వనభోజనం

ఆదోనిఅర్బన్: కార్తీక మాసం సందర్భంగా ఆదోని బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24న కార్తీక వనభోజనం ఉంటుందని సంఘం అధ్యక్షుడు దేశాయ్ రవీంద్రనాథ్, కార్యదర్శి చక్రవర్తి దేశాయి గురువారం తెలిపారు. పట్టణ శివారు తిరుమలన గర్‌లో వెలసిన శ్రీ శంకర మఠంలో కార్యక్రమం ఉం టుందని ప్రకటించారు. ఆ రోజున చంద్రమౌళేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం తదుపరి సత్యనా రాయణ స్వామి పూజ జరుగుతుందని తెలిపారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శివరాముడు

ఆదోని రూరల్: రేషన్ సరుకులు సక్రమంగా పం పిణీ చేయాలని ఆదోని తహసీల్దార్ శివరాముడు ఆదేశించారు. గురువారం స్థానిక రెవెన్యూ భవన్‌లో రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల ఆపరేటర్లకు సివిల్ సప్లైపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మండ లంలోని రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల ఆప రేటర్లు ప్రభుత్వ నియమాలు పాటిస్తూ రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన చలాన్లు సకాలంలో చెల్లించా లన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నీటి పన్ను జాబితా సిద్ధం చేయండి

నీటి పన్ను జాబితాను సిద్ధం చేయాలని తహసీ ల్దార్ శివరాముడు ఆదేశించారు. ఆయన గురు వారం స్థానిక కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో నీటి పన్ను జాబితా, అపార్‌పై సమీక్ష నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని పెద్దహరివాణం, సంతెకూడ్లూరు, యడవలి, బలాదూర్, చిన్నహరివాణం, చిన్నగో నేహాల్, మదిరె, బసాపురం, ఇస్వీ, ధణాపురం, నాగనాథనహళ్లి గ్రామాలకు సంబంధించి నీటి పన్ను జాబితాను సిద్ధం చేసి, రైతుల ద్వారా వసూలు చేయాలన్నారు. విద్యార్థులకు అపార్ ఐడీ నమోదుకు సహకరించాలని అధికారులకు సూచించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గొల్ల కేశన్న

ఎమ్మిగనూరురూరల్: గ్రామాల్లో నెలకొన్న సమ స్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గొల్ల కేశన్న సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం ఎంపీపీ గొల్ల కేశన్న అధ్యక్షతన ఎంపీడీఓ బంగారమ్మ ఆధ్వ ర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతి నిధులు తమ పంచాయతీ పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య లేకుండా చూడా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు అనసూ యమ్మ, మండల ఉపాధ్యక్షుడు గుడేకల్ పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల వేళలు మార్చొద్దు



హెచ్. కైరవాడిలో నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

గోనెగండ్ల: పాఠశాలల వేళలు మార్చరాదని, పాత పద్ధతిలోనే కొనసాగించాలని హెచ్. కైరవాడి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం భోజన విరామ సమయంలో హెచ్‌ఎం మహబూబ్ బాషా, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప, సీనియర్ ఉపాధ్యా యులు మోపసాని రమేష్ కుమార్, ఎల్లప్ప, ముర్తు జావలి, నారాయణ రావు, సంధ్యారాణి, మాధవి తదితరులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అపార్ జనరేషన్, 10వ తరగతి నామినల్ రోల్స్, స్టడీ అవర్స్‌తో ఉపాధ్యా యులు ఇప్పటికే ఉక్కిరి బిక్కిరి అవుతున్నారన్నారు. హైచ్. కైరవాడి పాఠశాలకు చిన్న నేలటూర్ నుంచి 50 మంది విద్యార్థులు వస్తున్నారు. సమయపాలన పెంచడం వలన సాయంత్రం ఇళ్లకు వెళ్లడానికి అమ్మాయిలు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని చెప్పారు.

ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

కౌతాళం: మండల కేంద్రంలో ఆధార్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఎంఆర్‌పీఎస్ కౌతాళం అధ్య క్షుడు ఆనంద్, ఉపాధ్యక్షుడు ఉలిగయ్య గురువారం ఎంపీడీఓ సుబ్బారాజును కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో 30 పంచాయతీలు ఉన్నా ఎక్కడా ఆధార్ కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని వివరించారు. ఆధార్ సేవల కోసం ఆదోనికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో వ్యయప్ర యాసలు ఎదురవుతున్నాయనివాపోయారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కౌతాళంలో ఆధా ర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నాయ కులు శివకుమార్, ఆనంద్, ఉలిగయ్య ఉన్నారు.

వ్యవసాయ కార్యాలయంలో విరిగిన చెట్టు

గోనెగండ్ల: మండల కేంద్రం గోనెగండ్లలోని వ్యవ సాయ కార్యాలయంలో బుధవారం రాత్రి భారీ వృ క్షం విరిగింది. బీసీ కాలనీలో 70 ఏళ్ల క్రితం ఇరిగేషన్ క్వార్టర్స్ నిర్మించారు. గోనెగండ్లలో వ్యవసాయ కార్యాలయానికి ప్రభుత్వ భవనం లేక పోవడంతో కొన్నేళ్లుగా ఇక్కడ వ్యవసాయ కార్యా లయాన్ని నిర్వహిస్తున్నారు. క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నాయి. బుధవారం రాత్రి ఆకస్మాత్తుగా చెట్టు విరి గింది. రాత్రి కావడంతో ఏ ప్రమాదం జరగలేదు. చెట్టు కౌంపౌండ్ గోడకు ఆనుకొని ఉండడంతో గోడ కూడా కూలింది. దగ్గరలోని విద్యుత్ స్తంభం నేల కొరిగింది. దీంతో ఆ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గురువారం ఉదయం విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



హాలహర్విలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ సందీప్

నందవరం: మండల పరిధిలోని హాలహర్వి గ్రామం లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఈఓ పీఆర్డీ సందీప్ పరిశీలించారు. ఎస్సీ కాలనీ చేపట్టిన సీసీ రోడ్డు పనులను, పారిశుద్ధ్య పనులు, చెత్త సంపద తయారీ కేంద్రంలో వర్మీ కంపోస్టును ఈఓపీఆర్డీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరి సాగుకు సన్నద్ధం



ట్రాక్టర్‌తో పొలాన్ని దమ్ము చేస్తున్న రైతన్న

కోసిగి: తుంగభద్ర నది తీర గ్రామాల్లో రబీ సీజ న్‌లో వరి సాగుకు రైతన్నలు సిద్ధమయ్యారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగుచేసిన వరి కోతలు పూర్తయ్యాయి. అకాల వర్షాల కారణంగా ఆశించిన మేర దిగుబడి రాలేదని అన్నదాతలు వాపోయారు. ఈ క్రమంలో కోసిగి మండలంలోని నది తీర గ్రామాలైన కడదొడ్డి, అగసనూరు, కందుకూరు, లక్ష్మీనగర్ క్యాంప్, బత్రబొమ్మలాపురం, సాతనూరు, తుంబిగనూరు గ్రామాల రైతులు వరి సాగుకు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. తుం గభద్ర నదిలో పుష్కలంగా నీటి ప్రవాహం ఉం డడంతో రబీలోను వరి సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ముందుగా వరి నారు వేసేందుకు ట్రాక్టర్లతో పొలాలను దమ్ము చేసుకుంటున్నారు. డిసెంబర్ మొదటి వారంలో సాగు చేస్తే ఏప్రిల్ మొదటి వారంలోగా మరో కాపు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

కల్లుగీత సంఘానికి 11 నామినేషన్ల దాఖలు



నామినేషన్లను స్వీకరిస్తున్న ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్, తహసీల్దార్

ఆదోని రూరల్: ఆదోని కల్లుగీత కార్మికుల సహకార సంఘం కమిటీ ఎన్నికకు 11 మంది సభ్యులు గురు వారం నామినేషన్లు దాఖలు చేశారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ జరిగింది. ఎలక్షన్ ఆఫీసర్‌గా ఫజల్ వ్యవహరించగా, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, తహ సీల్దార్ శివరాముడుల ఆధ్వర్యంలో నామినేషన్ల స్వీకరణ జరిగింది. ఆదోని కల్లుగీత కార్మికులు మొత్తం 42 మంది ఉండగా ఇందులో 7 మందిపై వివిధ రకాల అభియోగాలపై కేసులు ఉండడంతో వారిని అనర్హులుగా ప్రకటించారు. ప్రస్తుతం 35 మంది సభ్యులకుగానూ రెండు వర్గాలుగా ఏర్ప డ్డారు. ఒక వర్గానికి చెందిన ఆరుగురు సభ్యులు, మరో వర్గానికి చెందిన ఐదుగురు సభ్యులు మొత్తం 11 మంది నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సైదుల్లా తెలిపారు. శుక్రవారం నామినేషన్ల స్క్రూటినీ, శనివారం నామినేషన్ల దాఖలు, విత్ డ్రాలు, ఈనెల 27వ తేదీన ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సొసైటీ సంఘానికి ఐదుగురు సభ్యులు కలిసి ఓ అధ్యక్షుడిని ఎన్నుకుంటారన్నారు. ఉదయం నుంచి స్థానిక ఎక్సై జ్ కార్యాలయం ముందు ఇరువర్గాల మధ్య గొడవలు జరిగే పరిస్థితి ఉండడంతో ఆదోని టూటౌన్ సీఐ సూర్యమోహన్‌రావు, తాలూకా సీఐ నల్లప్ప, త్రీటౌన్ సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పటు చేసి నామినేషన్ల ప్రక్రియను కొనసాగించారు. కేసుల్లో ఉన్న వారు ఎన్నికల్లో పాల్గొనరాదని సీఐలు సూచించారు.

పారిశుద్ధ్య పనులను నిర్లక్ష్యం చేయొద్దు



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ

ఆదోని టౌన్: పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం చేయ వద్దని మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ సిబ్బందికి సూచించారు. గురువారం కమిషనర్ శానిటేషన్ వర్కర్లతో కలిసి చందసా దర్గా, శక్తిగుడి, అరుం జ్యోతినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని ఏరోజుకారోజు తొలగించాలని సూచించారు. ప్రజల చేత మన్ననలు పొందిన రోజే ఉద్యోగుల పనితీరుకు అర్థం ఉంటుందన్నారు. పట్టణంలో ఎక్కడా పారిశుద్ధ్యం లోపించరాదని ఆదేశించారు. రోడ్లపై చెత్తకుప్పలు వేయొద్దని, ఇంటి వద్దకు వచ్చే తోపుడు బండ్లలో చెత్తను వేసి పట్టణాన్ని పరిశుభ్రం గా ఉంచాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. చెత్తా, చెదారం, కొబ్బరి బోండాలు తదితర వస్తువులను మురుగు కాలువల్లో వేసి అపరిశుభ్రం చేయరాదని సూచించారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారనే విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలన్నారు. శానిటరీ ఇన్‌స్పె క్టర్లు, మేస్త్రీలు వెంట ఉన్నారు.

17వ వార్డు సచివాలయం తనిఖీ

ఆదోని టౌన్: ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ ఎం .కృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికా ర్డులను, ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలిం చారు. రోజుకు ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయని, అందులో ఎన్నింటిని పరిష్కరిస్తున్నారని మహిళా సెక్రటరీలను ప్రశ్నించారు. సచివాలయానికి వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దని, సత్వరమే సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.

సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి



సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

పెద్దకడబూరు: మండలంలోని సచివాలయాల్లో సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండే విధం గా తగు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న డిమాండ్ చేశారు. స్థానిక మం డల పరిషత్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వ ర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉం డాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచి వాలయ వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొ చ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సచివాలయా లను నిర్వీర్యం చేసేందుకు పూనుకుందని, అధికా రుల పర్యవేక్షణ లోపించడంతో సచివాలయ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నార న్నారు. సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించు కునే వారే కరువయ్యారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు తిష్ట వేశాయన్నారు. తక్షణమే సంబం ధిత అధికారులు తగు చర్యలు తీసుకొని సచివాల యాల పనితీరు మెరుగుపడేలా చూడాలని డిమాం డ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లుకు సమర్పించారు. నాయకులు పరమేష్, ఈరన్న, దేవ దాసు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యంతో ఎక్సైజ్ ఎస్‌ఐ కార్తీకసాగర్

కోసిగి: మండల కేంద్రంలోని సిద్ధప్పపాళెం కాల నీలో బి.రామకృష్ణ అనే వ్యక్తి గ్రామ చావిడి వద్ద అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతుండగా పట్టు కున్నట్లు ఎక్సైజ్ ఎస్‌ఐ బి.కార్తీక్ సాగర్ తెలిపారు. గురువారం రాబడిన సమాచారం మేరకు కోసిగి పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు చేశా మన్నారు. తనిఖీల్లో భాగంగా రామకృష్ణ నుంచి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 93 ఒరిజనల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. కోసిగి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేపట్టినా, తరలించినా 94409 02580 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ కె.నాగరాజు, డి.కిశోర్‌కుమార్, కాని స్టేబుళ్లు మునిరంగడు, భరత్, రవికుమార్, జనార్ధన్‌రావు ఉన్నారు.